RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 01 సంచిక - 299 పేజీలు - 04 వెల - 05/- ఎడిటర్ : సి యం శ్రీనివాస్ శనివారం 6 జూలై 2024

# అప్పుల్లో కూరుకుపోయాం ఆర్థికంగా ఆదుకోండి.!

## -ఆర్థిక మంత్రి నిర్మల సీతారాం కు సీఎం చంద్రబాబువినతి.

ఆంధ్ర ప్రగతి న్యూఢిల్లీ జులై 05:
గత ప్రభుత్వ నిర్ణయాలు, పనుల కారణంగా రాష్ట్రం పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోయిందని, ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులలో ఉందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు శుక్రవారం కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కు వివరించారు. ఆర్థికంగా తమ రాష్ట్రాన్ని ఆదుకోవలని విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో ఏపీ సీఎం చంద్రబాబు పర్యటన సందర్భంగా.. వివిధ మంత్రులతో భేటీ అవుతున్నారు. ఈ సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలను కలిసి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్రం నుంచి తగినంత సహాయం చేయాలని కోరారు. నిర్మలతో జరిగిన భేటీలో పెమ్మసాని చంద్రశేఖర్, ఎన్డీయే ఎంపీలు ఉన్నారు. అనంతరం కేంద్రమంత్రులు రాజ్ నాథ్ సింగ్, జేపీ నడ్డాలతో భేటీ అయ్యారు. సాయంత్రంలోగా మరికొందరు కేంద్ర మంత్రులతోనూ చంద్రబాబునాయుడు సమావేశమై.. రాష్ట్రపరిస్థితుల గురించి వివరించనున్నారు. జపాన్



రాయబారితోనూ చర్చలు జరుపనున్నారు. సాయంత్రానికి ఢిల్లీ పర్యటన పూర్తి చేసుకుని చంద్రబాబు హైదరాబాద్ బయల్దేరనున్నారు. ఈ సాయంత్రం భాగ్యనగరంలో చంద్రబాబు భారీ ర్యాలీలో పాల్గొంటారు. రేపు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో భేటీ కానున్నారు. నిన్న ప్రధాని నరేంద్ర మోదీతో పలువురు కేంద్రమంత్రులతో సమావేశమైన చంద్రబాబు కీలక విషయాలపై చర్చించారు. ముఖ్యంగా రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని, రాజధాని అమరావతి నిర్మాణానికి చేయూతనందించాలని ప్రధానిని కోరారు. అలాగే ఈ నెల నాలుగో వారంలో కేంద్ర బడ్జెట్ సమావేశాలు జరగనుండగా.. అందులో ఏపీకి ఇచ్చే ప్రాధాన్యతపై చర్చించారు. అమరావతి నిర్మాణానికి విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తన తొలి జీతాన్ని విరాళంగా ఇచ్చారు. సీఎం చంద్రబాబునాయుడికి రూ.1.57 లక్షల చెక్కును అందజేశారు. రాజధాని నిర్మాణానికి విరాళమిచ్చిన ఎంపీని చంద్రబాబు అభినందించారు.

## ఎర్ర చందనం అక్రమ రవాణా వెనక ఉన్న

# పెద్ద తలకాయలను పట్టుకోండి.!

-స్మగ్లర్లను నడిపిస్తున్నవాళ్లను పట్టుకోలేకపోతే ఎలా.?
-శేషాచలంలో కొట్టేసిన దుంగలను ఎక్కడెక్కడ దాచిపెట్టారో తక్షణమే గుర్తించాలి.
-జిల్లాలు, రాష్ట్రాలు దాటిపోతోంది... నిఘా వ్యవస్థలు పటిష్టపరచండి.
-అటవీ శాఖ అధికారులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం.



ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 05 :
అత్యంత విలువైన ఎర్ర చందనాన్ని అడ్డగోలుగా నరికేసి జిల్లాలు, రాష్ట్రాలు దాటించి విదేశాలకు అక్రమంగా తరలించేస్తున్న క్రమంలో నిఘా వ్యవస్థను పటిష్టపరచాలని, అక్రమ రవాణా చేస్తున్నవారిని అరెస్టు చేయడంతోపాటు వాళ్ళ వెనక ఉన్న పెద్ద తలకాయలను అదుపులోకి తీసుకోవాలని అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. ఇటీవల వై.ఎస్.ఆర్. కడప జిల్లా పోట్లదుర్తి జగనన్న కాలనీలో ఎర్ర చందనం డంప్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను కడప జిల్లా అటవీ శాఖ అధికారులు శుక్రవారం ఉప ముఖ్యమంత్రి కార్యాలయానికి నివేదించారు. ఈ క్రమంలో దూదేకుల బాషా, మహ్మద్ రఫీ, అరవోల్ల రఫీ, చెల్లుబోయిన శివ సాయిలను పోలీసులు అరెస్టు చేశారనీ, ఈ కేసుతో లతీఫ్ బాషా, లాల్ బాషా, జాకీర్, ఫక్రుద్దీన్ లకు సంబంధం ఉన్నట్లు గుర్తించారని తెలిపారు. జగనన్న కాలనీలో దాచి ఉంచిన డంప్ లో 158 ఎర్ర చందనం దుంగలు దొరికాయనీ, వీటి విలువ రూ.1.6 కోట్లు అని నివేదికలో పేర్కొన్నారు.
వై.ఎస్.ఆర్. కడప జిల్లాకు సంబంధించిన కేసు వివరాలు తెలుసుకున్నాక ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పందిస్తూ "శేషాచలం అడవుల్లో భారీగా ఎర్ర చందనం వృక్షాలను నరికేశారు. ఆ దుంగలను ఎక్కడెక్కడ దాచారో తక్షణమే గుర్తించండి. ఎర్ర చందనం స్మగ్లర్ల నెట్వర్క్ ను నడిపిస్తున్న కింగ్ పిన్స్ ను పట్టుకోవాలి. రవాణా దశలోనో, దాచి ఉంచిన దగ్గరో పట్టుకోవడంతోపాటు %-% నరికివేత కూలీలు, రవాణాదారులను తెర వెనక ఉండి నడిపిస్తున్నవాళ్లను గుర్తించి అరెస్టు చేయాలి. అలాంటి కింగ్ పిన్స్ ఎట్టి పరిస్థితుల్లో తప్పించుకోకుండా కేసులు పకడ్బందీగా నమోదు చేయాలన్నారు. గతంలో ఎర్ర చందనం స్మగ్లింగ్ కేసులో అరెస్టయి బెయిల్ మీద బయట తిరుగుతున్నవారి కార్యకలాపాలు, వాళ్ళకు ఎవరెవరితో లావాదేవీలు నడుస్తున్నాయి లాంటి అంశాలపై నిఘా ఉంచాలి. ఈ దిశగా అటవీ, పోలీసు శాఖలు సమన్వయంతో పని చేయాలి" అన్నారు. ఎన్ని కేసుల్లో శిక్షలుపడ్డాయి?
ఎర్ర చందనం అక్రమ రవాణాకు సంబంధించి ఇప్పటి వరకూ నమోదైన కేసుల వివరాలపై చర్చించారు. నమోదైన వాటిలో ఎన్ని కేసుల్లో శిక్షలుపడ్డాయో, ఎన్ని కేసులు వీగిపోయాయో వివరాలు అందించాలని అధికారులను ఆదేశించారు. కేసులు వీగిపోతే అందుకుగల కారణాలను పేర్కొనాలని స్పష్టం చేశారు. ఇతర రాష్ట్రాలు, నేపాల్ దేశంలో పట్టుబడ్డ కేసుల్లో అక్కడ ఉండిపోయిన ఎర్ర చందనం దుంగలను తిరిగి తెచ్చుకోవడంపైనా ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు.

# జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తేయాలి.!

## - జర్నలిస్టులపై దాడులు చేసిన కేసుల్లో దోషులను శిక్షించాలి.
## -డీజీపీకి ఏపీయూడబ్ల్యూజే బృందం వినతి. -సానుకూలంగా స్పందించిన డీజీపీ.

ఆంధ్ర ప్రగతి అమరావతి, జులై 04:
రాష్ట్రంలో గత ఐదేళ్లుగా జర్నలిస్టులపై నమోదైన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) ప్రతినిధి బృందం రాష్ట్ర డీజీపీ ద్వారకా తిరుమల రావును కోరింది. అలాగే జర్నలిస్టుల పైన, పత్రికా కార్యాలయాలపైన జరిగిన దాడుల కేసుల్లో నిందితులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని కోరారు. గురువారం సాయంత్రం ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్ ల ఆధ్వర్యంలో ప్రతినిధుల బృందం డీజీపీని తన ఛాంబర్ లో కలిసింది. ఈ సందర్భంగా డీజీపీని శాలువా కప్పి బొకే అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం అక్రమ కేసులు వ్యవహారానికి సంబంధించి వినతి పత్రం అందజేశారు. కర్నూలులో ఈనాడు కార్యాలయం పైన, అనంతపురం జిల్లాలో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ పైన, తిరుపతిలో జర్నలిస్టులు, ఫోటోగ్రాఫర్ల పైన దాడితో పాటు రాష్ట్రంలో అనేక చోట్ల జర్నలిస్టుల పైన దాడులు చేసిన వాటికి సంబంధించిన కేసుల్లో ఇంతవరకు ఎలాంటి పురోగతి లేకపోవడం చాలా బాధాకరమని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఆ కేసుల్లో దోషులను వెంటనే అరెస్టు చేసి శిక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే జర్నలిస్టుల పైన రాష్ట్రవ్యాప్తంగా అనేక అక్రమ



కేసులు నమోదైన విషయాన్ని కూడా ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. విజయనగరంలో నలుగురు జర్నలిస్టులపై సమాచార శాఖ అధికారుల తప్పుడు ఫిర్యాదు మేరకు సిఐడి అక్రమంగా కేసు నమోదు చేసిందని, ఈ కేసును వెంటనే ఎత్తివేయాలని డీజీపీ దృష్టికి తీసుకెళ్లారు. సత్య సాయి, అనంతపురం, కర్నూలు, నంద్యాల, తిరుపతి, ప్రకాశం, కృష్ణ, పల్నాడు, మన్యం తదితర జిల్లాల్లో జర్నలిస్టులపై నమోదైన అక్రమ కేసుల విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అక్రమ కేసులు అన్నిటిని అవసరమైతే పునర్విచారణ జరిపించి ఎత్తివేయాలని కోరారు. ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధుల బృందం చెప్పిన విషయాలను శ్రద్ధగా విన్న డీజీపీ రాష్ట్రవ్యాప్తంగా అనేక వర్గాల పైన కూడా తప్పుడు కేసులు నమోదైన విషయాలు తన దృష్టికి తీసుకువస్తున్నారని, జర్నలిస్టులపై నమోదైన కేసులను ప్రత్యేక చొరవ తీసుకొని తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. డీజీపీని కలిసిన వారిలో యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, విజయవాడ అర్బన్ యూనిట్ అధ్యక్షులు చావా రవి, ఐజేయూ జాతీయ సభ్యులు షేక్ బాబు, విజయవాడ యూనిట్ నాయకులు సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# సి.రామచంద్రయ్య, పి.హరిప్రసాద్ లు ఎమ్మెల్సీలుగా ఏకగ్రీవ ఎన్నిక.



ఆంధ్ర ప్రగతి అమరావతి, జూలై05:
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలిలో ఎంఎల్ఏ కోటా ఎంఎల్సిలుగా తెలుగుదేశం పార్టీ తరపున సి.రామచంద్రయ్య,జనసేన పార్టీ తరపున పి.హరి ప్రసాద్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎంఎల్సి ఎన్నికల రిటర్నింగ్ అధికారి యం.విజయరాజు శుక్రవారం అసెంబ్లీ భవనంలో ప్రకటించారు.ఎంఎల్ఏల కోటా కింద రాష్ట్ర శాసన మండలిలో ఖాళీ అయిన 2 ఎంఎల్సి స్థానాల భర్తీకి నామినేషన్ల ఉప సంహరణ గడువు శుక్రవారంతో ముగియడంతో కేవలం ఇద్దరు అభ్యర్థులు అనగా సి.రామచంద్రయ్య,పి.హరిప్రసాద్ లు మాత్రమే నామినేషన్లు దాఖలు చేయడంతో ఇద్దరు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు రిటర్నింగ్ అధికారి విజయ రాజు ప్రకటించారు.ఈకార్యక్రమంలో డిప్యూటీ సెక్రటరీ వనితా రాణి పాల్గొన్నారు.

# మళ్లీ ప్రత్యక్ష రాజకీయాల్లోకి మెగాస్టార్.?



ఆంధ్ర ప్రగతి అమరావతి జులై 05:
మాజీ కేంద్ర మంత్రి, పద్మ విభూషణుడు, మెగాస్టార్ చిరంజీవి మళ్ళీ ప్రత్యక్ష రాజకీయాల్లోకి రాబోతున్నారా.? బీజేపీలో చేరతారనీ, జనసేన నుంచే రాజకీయాల్లో యాక్టివ్ అవుతారనీ..ఇలా బోల్డన్ని గాసిప్స్ మళ్ళీ జోరందుకున్నాయి. గతంలో అయితే, వైసీపీ ఆయన్ను రాజ్య సభకు పంపాలనే యోచన చేసిందనే గాసిప్స్ కొన్ని నీలి మీడియా సంస్థలు పుట్టించిన విషయం విదితమే. తాజా గాసిప్స్‌లో కొన్ని ఇంట్రెస్టింగ్ విషయాలు వెలుగు చూస్తున్నాయి. చిరంజీవిని గవర్నర్‌గా ప్రతిపాదించే ఆలోచనలు కేంద్రంలో అధికారంలో వున్న బీజేపీ చేస్తోందట. ఆ దిశగా, తమ కూటమిలోని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌కి ఇప్పటికే ఎన్డీయే పెద్దలు సమాచారం అందించారని అంటున్నారు. **మిగతాది 2లో...**

# జూలై 18,19 తేదీలలో నంద్యాలలో రాష్ట్రస్థాయి చెస్ టోర్నమెంట్.

## -26 జిల్లాల నుండి 300 మంది క్రీడాకారులు పాల్గొంటారు.
## -టోర్నమెంట్ వేదిక రామకృష్ణ పిజీ కళాశాల.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 05:
ఆంధ్రప్రదేశ్ చెస్ సంఘం ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం నిర్వహణలో ఈనెల 18,19వ తేదీలలో నంద్యాలలో ఎస్బిఐ కాలనీలో ఉన్న రామకృష్ణ పీజీ కళాశాలలో 19 సంవత్సరాల లోపు రాష్ట్రస్థాయి ముని నాగలక్ష్మి స్మారక చెస్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా టోర్నమెంట్ వివరాలు తెలపడానికి రామకృష్ణ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్ రామకృష్ణారెడ్డి ,అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి, టోర్నమెంట్ స్పాన్సర్ రాజేష్ పాల్గొన్నారు.డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ చదరంగం పోటీల ద్వారా క్రీడాకారులలో ఏకాగ్రత ,మేధావికాసం జరుగుతుందని తల్లిదండ్రులు వారి పిల్లలను చెస్ ఆడడానికి ప్రోత్సహించాలని కోరారు. తమ కళాశాల పోటీలకు వేదికగా ఉండడం హర్షనీయమని, వారికి వసతి సౌకర్యం కూడా రామకృష్ణ పిజి కళాశాల హాస్టల్స్ లో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ 26 జిల్లాల నుండి ప్రతి జిల్లాకు నలుగురు బాలలు, నలుగురు బాలికలు ప్రాతినిధ్య వహిస్తారని, గతంలో రాష్ట్ర ,జాతీయ స్థాయిలో విజయాలు సాధించిన వారికి నేరుగా ప్రవేశం ఉంటుందని, మొత్తం 300 మంది చదరంగం క్రీడాకారులు ఈ టోర్నమెంట్లో పాల్గొంటున్నారని తెలిపారు. రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈ రాష్ట్ర స్థాయి పోటీలలో విజేతలుగా నిలిచిన వారు సెప్టెంబర్ 20 నుండి 28 వరకు హర్యానా లో జరగనున్న జాతీయ స్థాయి పోటీలలో రాష్ట్రం తరఫున పాల్గొంటారని తెలిపారు. దివంగత ముని నాగలక్ష్మి సోదరుడు బేతంచెర్ల పాలిటెక్నిక్ కాలేజీ ఓ ఎస్ డి రాజేష్ టోర్నమెంట్ లో పాల్గొంటున్న క్రీడాకారులకు భోజన వసతి, కిట్ బ్యాగ్ అందజేస్తున్నారు. జూలై 10వ తేదీలోపు ఎంట్రీలు నమోదు చేసుకోవడానికి సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9010451585.

# ఎన్నికల్లో తనపై చూపిన ఆదరణకు ప్రజలందరికీ రుణపడి ఉంటా.!

## -ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి




ఆంధ్రజ్యోతి మహానంది, జూలై 05:
ఎన్నికల్లో ప్రజలందరూ తనపై చూపించిన ఆదరణకు ఎప్పటికీ రుణపడి ఉంటానని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి అన్నారు. శుక్రవారం మహానంది మండలం గోపవరం,గాజులపల్లె గ్రామాల్లో థ్యాంక్స్ ఫర్ ఓటింగ్ కార్యక్రమంలో పాల్గొని, గ్రామస్తులతో కలిసి రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే బుడ్డా ను నాయకులు పూలమాలలతో ఘనంగా సన్మానించి, స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ఎన్నికల్లో వచ్చిన హామీలన్నీ పరిష్కరించేందుకు పాటుపడుతానన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసే సామర్థ్యం ఒక్క రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుకు మాత్రమే ఉందన్నారు.అలాగే ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. గ్రామాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త బన్నూరి రామలింగారెడ్డి, ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని, మహానంది ఎస్ఐ నాగేంద్రప్రసాద్, తెదేపా మండల అధ్యక్షుడు మధు,టిడిపి నాయకులు మహేశ్వర్ రెడ్డి, గంగవరపు శశికళ కొండారెడ్డి, బిజెపి నాయకులు నాగేశ్వరరావు, శ్రీశైలం దేవస్థానం మాజీ ధర్మకర్త రవి స్వామి, తెలుగుదేశం పార్టీ మండల యూనిట్ ఇన్చార్జి నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, క్రాంతి కుమార్ యాదవ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాజీ విద్యా కమిటీ చైర్మన్ ఆనంద్, ఇర్ఫాన్, మునాఫ్, పాములేటి, మధు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సదరం స్లాట్ ను ఆన్లైన్లో నమోదు చేసుకోండి.. ఎంపీడీఓ



ఆంధ్ర ప్రగతి మహానంది, జూలై 05:
అంగవైకల్యం ధ్రువీకరణ పత్రాలు కోసం సదరం స్లాట్ ను ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి శుక్రవారం తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ. వైకల్య ధ్రువీకరణ పత్రాలు పొందాల్సిన అభ్యర్థులు, మహానంది మండలంలోని, గ్రామ సచివాలయాలు, మీసేవ కేంద్రాల్లో, దరఖాస్తు చేసుకోవాలన్నారు. జూలై, ఆగస్టు, సెప్టెంబర్ నెలలకు ప్రభుత్వం స్లాట్లు విడుదల చేసిందన్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు నిర్వహించి, వైకల్య శాతాన్ని నిర్ధారిస్తారని తెలిపారు.

# ఆకస్మిక ఎరువుల దుకాణం తనిఖీ



ఆంధ్ర ప్రగతి శిరివెళ్ళ జులై 05: ఎరువుల దుకాణల్లో రైతులకు కల్తీ లేని నాణ్యమైన ఎరువులు మాత్రమే అందించాలని ఏడిఏ ఎం శ్రీనివాసరావు తెలిపారు.
శుక్రవారం శిరివెళ్ళ మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా రిజిస్టర్లు, బిల్ బుక్స్, నిల్వలు చెక్ చేశారు.శిరివెళ్ళ మండలంలోని దుకాణాల్లో పలు రకాల రసాయన ఎరువుల శాంపిల్స్ ల్యాబ్ కు నాణ్యత పరీక్ష నిమిత్తం పంపించామన్నారు. రిపోర్టర్లను అనుసరించి కల్తీ ఉంటే డీలర్లపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దయ్య, వ్యవసాయ సహాయ సంచాలకులు రామ్మోహన్, మండల వ్యవసాయ అధికారి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం తవ్వకాల్లో బయటపడ్డ పురాతన శివలింగం.!

ఆంధ్ర ప్రగతి శ్రీశైలం జూలై 05:
శ్రీశైలంలో రోడ్డు విస్తరణ చేస్తుండగా అద్భుతం.. తవ్వకాల్లో బయటపడ్డ పురాతన శివ లింగం. శ్రీశైలం దేవస్థానం పరిధిలోని యాంఫి థియేటర్ సమీపంలో పురాతన శివలింగం బయటపడింది. యాంఫి థియేటర్ సమీపంలో దేవస్థానం నూతనంగా సీసీ రోడ్డు, సపోర్ట్ వాల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది.
ఈ క్రమంలోనే జేసీబీ సాయంతో తవ్వకాలు జరుపుతుండగా, శివలింగం బయటపడింది. పరిసరాలను చదును చేస్తుండగా పురాతన ఓ శివలింగం వెలుగులోకి వచ్చింది. శివలింగంతోపాటు అదే రాయిపై నందీశ్వరుడి విగ్రహం బయటపడింది. శివలింగం పక్కనే తెలియని లిపితో రాసి ఉన్న శాసనం గుర్తులు కూడా ఉన్నట్లు అధికారులు గుర్తించారు.
యాంఫి థియేటర్ నిర్మాణంలో భాగంగా సీసీ రోడ్డు, సపోర్ట్ వాల్ పనులు చేస్తుండగా



శివలింగం కంట పడటంతో దేవస్థానం అధికారులకు సమాచారం ఇచ్చారు సిబ్బంది. బయటపడిన పురాతన శివలింగాన్ని దేవస్థానం అధికారులు పరిశీలించారు. శివలింగం పక్కనే ఉన్న శాసన లిపిని ఫోటోలు తీసి మైసూర్ ఆర్కియాలజీ డిపార్ట్మెంట్కు దేవస్థానం అధికారులు పంపించారు. బయట పడిన పురాతన శివలింగం వద్ద ఉన్న శాసన లిపి 14,15 వ శతాబ్దానికి చెందిన తెలుగు లిపిగా గుర్తించారు.శిలాశాసనం పరిశీలించిన ఆర్కియాలజీ నిపుణులు దానిపై రాసి ఉన్న లిపిని విశ్లేషించారు. బ్రహ్మపురికి చెందిన సిద్ధదేవుని శిష్యుడైన నింద్రకు చెందిన కంపిలయ్య శివలింగాన్ని ప్రతిష్ఠించినట్లు పేర్కొన్నారు. చక్ర గుండం వద్ద సారంగధార మఠం రుద్రాక్ష మఠం మధ్యలో శివలింగాన్ని నందీశ్వరుడిని ప్రతిష్టించినట్లు లిపిలో నమోదు చేసి ఉంది. ఈ మేరకు మైసూరుకు చెందిన ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టర్ మునిరత్నం ద్వారా లిపిలో ఉన్న సమాచారం గుర్తించారు. అయితే ఇదే ప్రాంతంలో గతంలో చతుర్ముఖ లింగం కూడా బయటపడింది. అలాగే గతంలో క్షేత్రంలోని పంచమఠాల పునర్నిర్మాణ సమయంలో కూడా పలు తామ్ర శాసనాలు బంగారు, వెండి నాణేలు కూడా బయటపడ్డాయి. ఇప్పుడు అదే రీతిలో పురాతన శివలింగం బయటపడటం గొప్ప విశేషంగా భక్తులు దేవస్థానం అధికారులు భావిస్తున్నారు.

# విజయవాడ నుండి కర్నూలుకు త్వరలోనే విమాన సర్వీసులు

## -రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్



ఆంధ్ర ప్రగతి కర్నూలు జూలై 05:
విజయవాడ నుండి కర్నూలుకు త్వరలోనే విమాన సర్వీసులు ప్రారంభిస్తామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ తెలిపారు. ఢిల్లీలో పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును మంత్రి టి.జి భరత్ కలిశారు. విజయవాడ నుండి కర్నూలు ఎయిర్పోర్టుకు విమానసౌకర్యం కల్పించాలని, ముఖ్యంగా రాత్రి సమయంలో ఫ్లైట్ ల్యాండింగ్ కోసం తగిన చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రిని కోరినట్లు టి.జి భరత్ చెప్పారు. ఈ విషయంపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. విజయవాడ నుండి కర్నూలుకు విమాన సర్వీసులు త్వరలోనే ప్రారంభిస్తామని, ఏడాదిలోపు రాత్రి సమయాల్లో విమానాలు ల్యాండ్ అయ్యేందుకు కావాల్సిన ఏర్పాట్లు పూర్తి చేయిస్తానని కేంద్ర మంత్రి చెప్పారన్నారు. ఈ మేరకు పనులు ప్రారంభించాలని వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేశారన్నారు. కర్నూలుకు విమాన సర్వీసులు అందుబాటులోకి వస్తే ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌కు పారిశ్రామికవేత్తలు రాకపోకలు సాగించేందుకు సౌకర్యంగా ఉంటుందని టి.జి భరత్ పేర్కొన్నారు. మౌలిక వసతులు కల్పిస్తే ఇండస్ట్రియల్ జోన్లో పరిశ్రమలు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ఆసక్తి చూపుతారన్నారు. కర్నూలుకు పరిశ్రమలు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నట్లు టి.జి భరత్ తెలిపారు.

# ఆకస్మిక ఎరువుల దుకాణం తనిఖీ.



ఆంధ్ర ప్రగతి శిరివెళ్ళ జులై 05: ఎరువుల దుకాణల్లో రైతులకు కల్తీ లేని నాణ్యమైన ఎరువులు మాత్రమే అందించాలని ఏడిఏ ఎం శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం శిరివెళ్ళ మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా రిజిస్టర్లు, బిల్ బుక్స్, నిల్వలు చెక్ చేశారు.శిరివెళ్ళ మండలంలోని దుకాణాల్లో పలు రకాల రసాయన ఎరువుల శాంపిల్స్ ల్యాబ్ కు నాణ్యత పరీక్ష నిమిత్తం పంపించామన్నారు. రిపోర్టర్లను అనుసరించి కల్తీ ఉంటే డీలర్లపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దయ్య, వ్యవసాయ సహాయ సంచాలకులు రామ్మోహన్, మండల వ్యవసాయ అధికారి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రతుకుకు అద్దం పట్టే కావ్యం శ్రీమద్రామాయణం

## డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే.



ఆంధ్ర ప్రగతి గోస్పాడు జులై 05:
మానవునిగా జన్మించిన ప్రతి వ్యక్తి ఎలా నడుచుకోవాలో తెలుసుకుని, బ్రతుకుకు ఒక పరమార్థాన్ని చేకూర్చేది శ్రీమద్రామాయణమని మానవుడు ఆదర్శ జీవిగా ఎలా తయారు కావాలో రామాయణం నుండి నేర్చుకోవాలని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన గోస్పాడులోని శ్రీ సోమనందీశ్వర స్వాగతం దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజనలు భక్తులను ఎంతగానో అలరించాయి. మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై ఇస్కాన్ ధర్మ ప్రచారకులు నిత్యతృప్తదాస్ చేసిన ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో గ్రామ వికాస రాష్ట్ర సంయోజక్ వడ్ల తిరుపతయ్య, శ్రీసోమ నందీశ్వర స్వామి దేవస్థానం వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీకంఠ నందీశ్వర శర్మ, గ్రామ సర్పంచ్ పరదేశి ప్రమీల బాలన్న, గ్రామవికాస భారతి నంద్యాల జిల్లా అధ్యక్షులు చిలంకూరి నాగరాజేశ్ కుమార్ రెడ్డి, అర్చకులు చింతకుంట సురేశ్ శర్మ, కె.చిన్నగుర్రప్ప, డొల్లు తిమ్మయ్య, కె.సుబ్బరాయుడు, జి.కృష్ణుడుతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మళ్లీ ప్రత్యక్ష రాజకీయాల్లోకి మెగాస్టార్.?

(మొదటి పేజి తరువాయి)
గవర్నర్ అయితే రాజకీయాలకు అతీతంగా ఆ పదవి వుంటుంది గనుక, చిరంజీవికి గవర్నర్‌గిరీ పట్ల పెద్దగా అభ్యంతరాలు వుండబోవన్నది ఓ వాదన. మరోపక్క, రాజకీయాలకు సంబంధం లేకుండా రాజ్యసభకు చిరంజీవిని నామినేట్ చేసే అవకాశాలు పరిశీలిస్తున్నారన్నది మరో గాసిప్ సారాంశం.కాదు కాదు, చిరంజీవికి రాజ్యసభ ఇచ్చి జనసేన పార్టీ తరఫున కేంద్ర మంత్రిని చేసేలా బీజేపీ పెద్దలు, పవన్ కళ్యాణ్‌తో సంప్రదింపులు జరుపుతున్నారన్నది ఇంకో గాసిప్. 'నేను రాజకీయాలకు దూరం అయ్యానేమో.. నాకు మాత్రం రాజకీయం దూరమవలేదు..' అన్నట్టుగా ఓ సినిమాలో చిరంజీవి డైలాగ్ చెబుతుంటారు. అంతేనేమో, అది నిజంగానే నిజమేమో.!అత్యంత విశ్వసనీయ వర్గాల నుంచి అందుతున్న 'పక్కా' సమాచారం ఏంటంటే, పద్మ విభూషణుడు చిరంజీవి, రాజకీయాల పట్ల అంత ఆసక్తితో లేరని. ఇక, ఈ గాసిప్స్ అంటారా.? ఏమో, రాజకీయాల్లో ఏమైనా జరగొచ్చు.. అన్న వాదన వుంది కదా.! నిప్పు లేకుండా కూడా రాజకీయాల్లో పొగ పుట్టేస్తుంది మరి.!

# గిరిజన ఉపాధ్యాయుడిని బూతులు తిట్టిన టీడీపీ నాయకుడిని అరెస్ట్ చేయాలి

**-ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప డిమాండ్.**



**ఆంధ్ర ప్రగతి కర్నూలు జూన్ 05:** నంద్యాల జిల్లా కోలిమిగుండ్ల మండలం కోర్నపల్లి గ్రామ ప్రభుత్వ గిరిజన ఉపాధ్యాయుడు పై అధికార దర్పంతో బూతులు తిట్టిన అదే గ్రామానికి చెందిన టీడీపీ నేత విజయాభాస్కర్ రెడ్డి పై ఎస్సి ఎస్టీ కేసు నమోదు చేయాలని శుక్రవారం స్థానిక బిర్లా కంపౌండ్ నందు టీఎస్ఎఫ్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప మాట్లాడుతూ పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పిస్తున్న ప్రభుత్వ గిరిజన ఉపాధ్యాయుడు వెంకటప్ప ను టిడిపి నాయకుడు ఇష్ట రీతిన బూతులు తిడుతూ బెదిరింపు లకు పాల్పడడం దారుణంగా ఉందన్నారు. అదే గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు విజయాభాస్కర్ రెడ్డి రేషన్ బియ్యాన్ని పాఠశాల లో పెట్టడానికి వెళ్లి ఆ గిరిజన ఉపాధ్యాయుడిని నానా మాటలతో తిట్టి అధికార పార్టీ అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఇలా ప్రవర్తించే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు. గిరిజన ఉపాధ్యాయుడిని తిట్టిన చంపుతామని భయపెట్టిన టీడీపీ నేత విజయభాస్కర్ రెడ్డి పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకై ఉద్యమిద్దాం

**-10వ ఆవిర్భావ దినోత్సవం ఆర్ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుమల్ల శ్రీధర్**

ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 05:

రెవల్యూషనరీ విద్యార్థి సంఘం 10వ ఆవిర్భావ దినోత్సవం శుక్రవారం నాడు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా లో జెండా ఆవిష్కరించి. ఆటలు. మరియు ఆవిర్భావ సభ నిర్వహించడం జరిగింది. ఈ సభకు అధ్యక్షత జిల్లా ప్రధాన కార్యదర్శి మణికంఠ చంద్రశేఖర్ వహించారు ముఖ్య అతిథిగా హాజరైన వైస్ ప్రిన్సిపాల్ కోటేష్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీధర్ మాట్లాడుతూ.. 2014 జులై 5 తేది ఆర్ ఎస్ యు ఆవిర్భవించిందని 10 సంవత్సరాలు పూర్తి చేసుకుని 11వ సంవత్సరంలోకి అడుగుపెడుతుందని తెలిపారు.ప్రభుత్వ విద్యా పరిరక్షణకు ఉద్యమాలు ఊపిరిగా ముందుకు నడిపిస్తున్నామన్నారు. ప్రభుత్వ విద్య పరిరక్షణతో పాటు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుస్తున్న కార్పొరేట్ ప్రైవేట్ విద్యా సంస్థల కు వ్యతిరేకంగా అనేక పోరాటాలకు ఆర్ ఎస్ యు నాయకత్వం వహించింది అని తెలిపారు.



దేశంలోని కరువు ప్రాంతాలలో ఉన్న పేద, మధ్యతరగతి విద్యార్థులకు కులాలతో సంబంధం లేకుండా ఎటువంటి ఫీజులు లేకుండా అన్ని రకాల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత విద్య వరకు అందించాలనేది ఆర్ ఎస్ యు డిమాండ్ అని అందుకు ఆర్ ఎస్ యు రాజీలేని పోరాటం చేస్తుందని తెలిపారు. కానీ దేశంలోని రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేటు విద్యకు కొమ్ముకాస్తూ కోట్లు దోచిపెడుతున్నారని ఇది దుర్మార్గమైన కుట్రని అలాగే జరుగుతే భవిష్యత్తులో ప్రభుత్వ విద్య పరిరక్షణ అనేది కష్టమని తెలిపారు. కేంద్రంలో ఉన్న విద్యాశాఖ ఇప్పటికైనా అన్ని రాష్ట్రాల్లో ఉన్న ప్రభుత్వ విద్య రంగ అభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.విభజన చట్టంలో ఉన్న అనేక అంశాల సాధన కోసం ఢిల్లీ వేదికగా పోరాడిన ఘనత ఆర్ ఎస్ యు కు ఉందన్నారు. ఉద్యమాలు చేసే క్రమంలో ఆర్ ఎస్ యు నాయకత్వంపై అనేక కేసులు పెట్టిన అధైర్య పడకుండా విద్యార్థుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పోరాటాలు నిర్వహించామని తెలిపారు. భవిష్యత్తులో దేశవ్యాప్త విధానంగా సమస్యల పరిష్కారానికి ఆర్ ఎస్ యు నాయకత్వం వహిస్తుందని అందుకు అనుగుణంగా దేశవ్యాప్తంగా ఆర్ ఎస్ యు ను బలోపేతం చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమం లో ఆర్ ఎస్ యు నాయకులు వెంకటేశ్వర్లు. శివ మహేష్. వెంకటరమణ. నవీన్. బాబు తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయులకు రైల్వే పాసులు పునరుద్ధరించండి

**- చిన్న పత్రికలకు కేంద్ర ప్రభుత్వ ప్రకటనలివ్వండి**

**- ఎంపీ పురంధ్రీశ్వరికి నిమ్మరాజు వినతి**



ఆంధ్ర ప్రగతి విజయవాడ, జూలై 05: కరోనా కష్టకాలంలో రద్దయిన పాత్రికేయుల రైల్వే పాసుల పునరుద్ధరణకు కేంద్రంలో మీవంతుగా కృషి చేయాలని సీనియర్ పాత్రికేయుడు, ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఉమ్మడి రాష్ట్ర మాజీ కార్యదర్శి నిమ్మరాజు చలపతిరావు విజ్ఞప్తి చేశారు. రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలిగా లోక్సభలో ప్రమాణ స్వీకారం అనంతరం ఢిల్లీ నుంచి విజయవాడ వచ్చిన మాజీ కేంద్ర మంత్రి శ్రీమతి దగ్గుబాటి పురంధ్రీశ్వరిని శుక్రవారం ఆయన మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. సరైన ఆదాయ వనరులు లేక రాష్ట్రంలో చిన్న, మధ్య తరహా పత్రికలనేకం కొట్టుమిట్టాడుతున్నాయని ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. చిన్న, మధ్య తరహా పత్రికల మనుగడ కోసం ముఖ్యమైన సందర్భాల్లో కేంద్ర ప్రభుత్వ ప్రకటనలు జారీ చేసేలా చూడాలని ఎంపీ పురంధ్రీశ్వరిని నిమ్మరాజు కోరారు.

# గిరిజన సంక్షేమ శాఖ ఉమ్మడి జిల్లా అధికారులను తొలగించాలి

**నంద్యాల జిల్లాలో పలు గిరిజన సమస్యలపై జాయింట్ డైరెక్టర్ మల్లికార్జున్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్**

ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 05:

ఉమ్మడి కర్నూల్ జిల్లాలో పనిచేస్తున్న గిరిజన సంక్షేమ శాఖ డి టి డబ్ల్యూ ఓ అధికారులను తొలగించి వెంటనే రెగ్యులర్ డి టి డబ్ల్యూ ఓ లను నియమించాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ శుక్రవారం విజయవాడ లోని గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయంలో జాయింట్ డైరెక్టర్ మల్లికార్జున రెడ్డి ని కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా రాజునాయక్ జిల్లాలో ఉన్న కొన్ని సమస్యల గురించి జాయింట్ డైరెక్టర్ గారితో మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ అధికారిగా విధులు నిర్వహిస్తున్న శివప్రసాద్ పై వెంటనే చర్యలు తీసుకొని విధుల నుంచి తొలగించాలని కోరారు. ఆ అధికారి ఇంతవరకు ఏ ఆశ్రమ పాఠశాలకు, హాస్టళ్లకు, కళాశాల వసతి గృహాలకు వెళ్లకుండా విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. హాస్టల్లో కనీస వసతి మౌలిక సదుపాయాలు కల్పించడంలో విఫలమయ్యారన్నారు. పర్యవేక్షణ లేకపోవడం వల్ల




అధికారి నిర్లక్ష్యానికి ఇప్పటికే కొన్ని స్కూళ్లు మూతపడ్డాయని జాయింట్ డైరెక్టర్ కు చెప్పారు.గిరిజన సంక్షేమ అభివృద్ధికి ప్రోత్సాహం చేయకుండా ధనార్జనే ధ్యేయంగా అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారు. ఇలాంటి అధికారులు గిరిజనులకు అవసరం లేదు. మాకు మేలు చేసిన వారిని కొత్త రెగ్యులర్ అధికారిని నియమించి మా అభివృద్ధి తోడ్పడాలని అన్నారు.ఇలాంటి అవినీతి అధికారిని వెంటనే తొలగించాలని కోరారు.

అదేవిధంగా గురుకుల రెసిడెన్షియల్ పి టి జి పాఠశాలలో చెంచు కమ్యూనిటీకి మాత్రమే అడ్మిషన్ల అవకాశం కల్పిస్తున్నారు. చెంచు కమిటీతోపాటు గురుకుల రెసిడెన్షియల్ పి టి జి లో సుగాలి ఎరుకుల యానాది కమ్యూనిటీకి చెందిన గిరిజన విద్యార్థులకు కూడా సీటు అవకాశం కల్పించేలా చూడాలని కోరుచున్నాము. నెరవాడ రెసిడెన్షియల్ పాఠశాలలో 600 మందికి స్ట్రెంత్ అవకాశం ఉంటే 200 మంది మాత్రమే విద్యార్థినిలు ఉన్నారు కావున గురుకుల రెసిడెన్షియల్ లో ప్రతి ఒక్కరికి సీటు కల్పించేలా చూడాలని కోరారు. పేదరికంలో నివసిస్తున్న గిరిజనులకు గురుకుల రెసిడెన్షియల్ లో సీట్ అవకాశం కల్పించి గిరిజన నిరుపేద విద్యార్థినీలకు విద్యను అభ్యసించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.

అదేవిధంగా ట్రైకార్ ద్వారా రుణాలు మంజూరు చేసి పేదలకు అండగా నిలబడాలని కోరారు.

# నంద్యాల జిల్లా సగర ఉప్పరి సంఘం నూతన అధ్యక్షునిగా ఎన్నికైన ఉప్పరి సురేష్ కుమార్..!



ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 05: నంద్యాల జిల్లా నూతన కార్యవర్గాన్ని ఈనెల మూడవ తేదీన నంద్యాల శ్రీ జంబులా పరమేశ్వరి దేవి ఆలయం నందు ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికైన నూతన అధ్యక్ష కార్యదర్శులు రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫారుక్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సగరులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రిగారి దృష్టికి తీసుకొని వెళ్లారు. అలాగే నంద్యాల పట్టణం లోని ఎస్బిఐ కాలనీ సెంటర్ వద్ద ఉప్పరి కులస్తుల కులదైవమైన శ్రీ భగీరథ మహర్షి విగ్రహాలను ఆరు నియోజకవర్గ ల లో ఏర్పాటు చేయాలని మంత్రి ని కోరారు. రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సానుకూలంగా స్పందిస్తూ సగరులు ఎదుర్కొంటున్న సమస్యలను చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరిస్తానని అలాగే శ్రీ భగీరథ మహర్షి విగ్రహాల కు ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని హామీనిచ్చారు. అనంతరం న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫారుక్ కుమారుడు ఎన్ఎండి ఫయాజ్ ను సన్మానించారు. జిల్లా అధ్యక్షుడు ఉప్పరి సురేష్ కుమార్ మాట్లాడుతూ.. న్యాయశాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ తమకు అండగా ఉంటారని హామీని ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలోనంద్యాల అధ్యక్షుడు బాలాజీ, చిన్నయ్య శ్రీనివాసులు అమర్నాథ్ మొరార్జీ దేశాయ్ నాగేశ్వరరావు మురళి హరికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బొజ్జా దశరథరామిరెడ్డి ఇంటికి మంత్రి ఫరూఖ్



ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 05:

శుక్రవారం సాయంత్రం నంద్యాల పట్టణంలోని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ఇంటికి రాష్ట్ర న్యాయశాఖ, మైనారిటీ సంక్షేమ శాఖా మంత్రి ఎన్ఎండి ఫరూఖ్ వచ్చారు. ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికలలో తన విజయానికి సహకరించినందుకు బొజ్జా దశరథరామిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గత వైసిపి ప్రభుత్వం చేసిన విధ్వంసాన్ని సరిదిద్దుతూ భవిష్యత్తులో చేపట్టవలసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఇరువురు నేతలు సమాలోచనలు చేసారు. ఈ భేటీలో రాయలసీమ సాగునీటి సాధన సమితి నాయకులు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లా కలెక్టర్ డా. కె శ్రీనివాసులుకు ఘనంగా ఆత్మీయ వీడుకోలు..!







**ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 05:**

నూతనంగా ఏర్పడిన జిల్లాకు రెండవ కలెక్టర్ గా వచ్చి అత్యుత్తమ సేవలు అందించారని పలువురు జిల్లా అధికారులు, జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి కొనియాడారు.శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్లోని సెంటినరీ హాలులో బదిలీపై వెళ్తున్న జిల్లా కలెక్టర్ కు రెవెన్యూ యంత్రాంగం, జిల్లా అధికారులు సంయుక్తంగా ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు మాట్లాడుతూ గత ఐదు నెలల కాలంలో అధికారులు, సిబ్బంది సహకారంతో అత్యంత బాధ్యతాయుతమైన కార్యక్రమాలు చేపట్టి విజయవంతం చేశామన్నారు. ప్రధానంగా సాధారణ ఎన్నికలు, రాష్ట్ర ముఖ్యమంత్రి గారి పర్యటన, శివరాత్రి, ఉగాది మహోత్సవాల కార్యక్రమాల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండ ఘనంగా నిర్వహించామన్నారు. గతంలో తాను ఆర్డీవోగా, డిఆర్డిఏ పిడి, డ్వామా పిడి, భూసేకరణ ప్రత్యేక కలెక్టర్, జెసి డెవలప్మెంట్, హౌసింగ్, జాయింట్ కలెక్టర్గా పనిచేసి క్షేత్రస్థాయిలో విశేష అనుభవం, జిల్లా అధికారులు, సిబ్బంది సహకారంతో విజయవంతంగా పనులు నిర్వహించామన్నారు. జిల్లాలో ఉత్తమ అధికార యంత్రాంగము, సిబ్బంది ఉన్నారని ఎలాంటి కార్యక్రమాలు అయినా విజయవంతంగా నిర్వహించే సామర్థ్యం కల అధికారులు ఉన్నారన్నారు. కలెక్టర్ గా గత ఐదు నెలల కాలంలో ఎన్నికల విధుల నిర్వహణ కారణంగా ఇతర ఆర్థిక అంశాలకు సంబంధించిన ఫైలు క్లియర్ చేయలేకపోయామనీ సాధారణ బదిలీ ఉన్న నేపథ్యంలో ఆర్థిక అంశాలకు సంబంధించిన ఫైల్స్ ను క్లియర్ చేసేందుకు అవకాశం ఉండదన్నారు.జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ జిల్లాకు తండ్రి లాంటి వారని, అందర్నీ కలగలుపుకొని పనులు అప్పగిస్తూ నిర్దేశిత వ్యవధిలో పనులు పూర్తి చేయాలని సూచనలు ఇచ్చేవారన్నారు. విధి నిర్వహణలో ఉత్తమ పనితీరు కనపరిచి ఇతరులకు స్ఫూర్తిగా నిలిచారన్నారు. కలెక్టర్ తో తనకు సన్నిహిత సానిధ్యం తో ఎన్నికల విధులు నిర్వహించి ఎంతో నేర్చుకున్నారన్నారు. ఎలాంటి సమస్యకైనా పరిష్కారం చూపుతూ లాజికల్ కంక్లూజన్ ఇచ్చేవారన్నారు. కలెక్టర్ నుండి పాజిటివిటీ, ప్రాక్టికాలిటీ, ప్రాబ్లం సాల్వింగ్ అనే అంశాలు నేర్చుకున్నానని జేసి వివరించారు. ఇలాంటి అధికారి ఇంకా కొన్ని రోజులు ఇక్కడే ఉంటే మరిన్ని లోతైన అంశాలు అవగాహన చేసుకుని అవకాశం కలిగేదన్నారు. సాధారణ బదిలీల్లో భాగంగా బదిలీపై వెళ్తున్న జిల్లా కలెక్టర్ కు మరొక పెద్ద జిల్లా కలెక్టర్ గా పోస్టింగ్ రావాలని కోరుకుంటున్నారన్నారు. అంతకుముందు జిల్లా రెవెన్యూ అధికారి అధ్యక్షతన జరిగిన ఈ వీడ్కోలు సమావేశంలో డిఆర్డిఏ పీడీ శ్రీధర్ రెడ్డి ఆర్డీవోలు మల్లికార్జున్ రెడ్డి, దాసు జెడ్పి డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి, డి సి హెచ్ ఎస్ జఫ్రూలా, డిపిఓ మంజులవాని, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ బషీరునిస స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు గనుల శాఖ ఏడి రామచంద్ర, ఎస్సీ ఆర్అండ్ బి శ్రీధర్ రెడ్డి, రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ సభ్యులు తదితరులు కలెక్టర్ సేవలను కొనియాడారు. అనంతరం జిల్లా అధికారులు జిల్లా కలెక్టర్ ను ఘనంగా సత్కరించారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# మొక్కలు పెంచండి... పర్యావరణాన్ని కాపాడండి



ఆంధ్ర ప్రగతి మహానంది జులై 05: మొక్కలు పెంచండి... పర్యావరణాన్ని కాపాడండి అని నంద్యాల డిఎఫ్ఓ అనురాగ్ మీనా శుక్రవారం పిలుపునిచ్చారు. మండలంలో ఆదర్శ పాఠశాలలో వన మహోత్సవంలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు చేత మొక్కలను నాటించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇంటి వద్ద, పాఠశాలల చుట్టుపక్కల, పొలాల వద్ద, ఖాళీ స్థలాల్లో, రోడ్ల వెంట మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. మొక్కలు నాటడం వల్ల కాలుష్యం తగ్గడంతో పాటు వర్షాలు విరివిగా పడి పాడి పంటలతో అందరూ సుఖ సంతోషాలతో జీవిస్తారన్నారు. మనము ఏవైనా రోగాల బారిన పడినప్పుడు ఆక్సిజన్ ను సిలిండర్ల ద్వారా కృత్రిమంగా డాక్టర్లు రోగులకు అందజేస్తారని దానికి కొంత డబ్బు ఖర్చవుతుందని కానీ మొక్కలు పెంచడం వల్ల సహజంగానే ప్రకృతి వరప్రసాదంగా అందరం ఉచితంగా స్వచ్ఛమైన ఆక్సిజన్ ను పొందవచ్చు అన్నారు. ప్రతి ఒక్కరు విద్యార్థి దశ నుండే మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని డీఎఫ్ఓ అనురాగ్ మీనా సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మణ్ రావు రేంజర్ దినేష్ కుమార్ రెడ్డి డిఆర్ఓ హైమావతి కళాశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మస్జిద్ ఏ కుబ్ర , షాదిఖానా , ఈద్గా ,



## కబరస్థాన్ ను సందర్శించిన మంత్రి ఫరూక్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 05:నంద్యాల సాయిబాబా నగర్ నందుగల మస్జిద్ ఏ కుబ్ర మసీదులో రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారు శుక్రవారం సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం షాది ఖానా , ఈద్గా , కబరస్తాన్ డెవలప్మెంట్ సొసైటీ గురించి చర్చించారు గత ప్రభుత్వము ఒక రూపాయి కూడా ఏ నిధులు ఇవ్వలేదని 2019 సంవత్సరము ఫరూక్ గారు షాదీ ఖానా కోసం 25 లక్షలు కేటాయించారని కానీ ప్రభుత్వం మారిన తర్వాత ఆ నిధులు రాలేదన్నారు . అనంతరం షాదీ ఖానా ఈద్గాను సందర్శించి సాధికార కోసము 50 లక్షలు మరియు ఈద్గా కోసము నిధులు

# ఎవరికీ భయపడవద్దు మీకు నేనున్నా

☛ బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ☛నందికొట్కూరు మున్సిపాలిటీలో వైసిపికి భారీ షాక్..!

☛మున్సిపల్ చైర్మన్ సుధాకర్ రెడ్డితో పాటు మరో 12 మంది కౌన్సిలర్లు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరిక.

☛బైరెడ్డి సిద్ధార్థరెడ్డి వర్గం నుంచి బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి వర్గంలో చేరిక. ☛మున్సిపాలిటీ టిడిపి హస్తగతం.





**ఆంధ్ర ప్రగతి నందికొట్కూరు జులై 05:** ఎవరి బెదిరింపులకు భయపడవద్దు , అందరం కలిసికట్టుగా పేదల అభ్యున్నతికి పనిచేద్దాం, నేను మీకు అందగా ఉంటా అంటూ మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు.

శుక్రవారం నందికొట్కూరు పట్టణంలోని బైరెడ్డి ఇంటిలో నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ సుధాకర్ రెడ్డి తో పాటు 12 మంది వైసీపీ కౌన్సిలర్లు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి సమక్షంలో వైసీపీని, బైరెడ్డి సిద్ధార్థరెడ్డి వర్గం వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బైరెడ్డి మాట్లాడుతూ వైసీపీని వీడి టీడీపీలో చేరిన మున్సిపల్ చైర్మన్ తో పాటు 12 మంది కౌన్సిలర్లు ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని, తాను మీకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అందరం కలిసికట్టుగా పేదరిక నిర్మూలనకు కృషి చేద్దామని, నందికొట్కూరు మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుదామన్నారు. చుట్టూ ప్రక్కన గ్రామాల ప్రజలు బిడ్డల చదువులకోసం, వ్యాపారాల కోసం, జీవనోపాధి కోసం నందికొట్కూరుకు రావడంతో జనాభా పెరిగిందని, జనాభా పెరుగుదలకు అనుగుణంగా మున్సిపాలిటీలో వసతులు కూడా పెరగాల్సిన అవసరం ఉందని బైరెడ్డి వివరించారు.

తాను రెండు సార్లు నందికొట్కూరు ఎమ్మెల్యేగా పనిచేయడం, ఆ సమయంలో తాను నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్దే నేటికీ మీ ముందు కనపడుతుందని, మా కుటుంబం కూడా రాజకీయంగా మీ ముందు ఉన్నామంటే తాను చేసిన అభివృద్ధి కారణం అని గుర్తు చేసుకున్నారు.

నంద్యాలఎంపీ గా తన కూతురు డా. బైరెడ్డి శబరి విజయం సాధించేందుకు అందరూ కృషి చేశారనిఎంపి శబరి ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబుతో నిధులు ఎక్కువ సాధించి నందికొట్కూరు నియోజకవర్గం, మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేద్దాం అని బైరెడ్డి అన్నారు.

నందికొట్కూరు మునిసిపల్ చైర్మన్ డి. సుధాకర్ రెడ్డి తో పాటు వైసీపీ కౌన్సిలర్లు ప్రశాంతి, చిన్నరాజు, కృష్ణ, జయమ్మ, షేక్ నాయబ్, కరిష్మా, సి. లక్ష్మిదేవి, రూపాదేవి, విజయలక్ష్మి, ప్రసాద్, శాంతకుమారి, కృష్ణవేణి, అబ్దుల్ రవూఫ్, ఎం. లక్ష్మిదేవి, సురేష్, చాంద్ బాషా, సమీరాబాను, రాధిక, గఫార్, సుశీల భాగ్యమ్మలు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి సమక్షంలో వైసీపీని వీడి టీడీపీలో చేరారు, వీరికి టీడీపీ కండువాలు వేసి టీడీపీలోకి ఆహ్వానించి పార్టీలో సముచిత స్థానం ఉంటుందని బైరెడ్డి హామీ ఇచ్చారు.

# నందికొట్కూరు మున్సిపాలిటీ పై టీడీపి జెండా..





**చక్రం తిప్పిన బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి..!**



**ఆంధ్ర ప్రగతి నందికొట్కూరు జూలై 05:**

ఆంధ్ర ప్రదేశ్‌లో ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఘోరంగా ఓటమి పాలైన నేపథ్యంలో అప్పటి నుంచి ఆ పార్టీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైసీపీకి చెందిన నేతలు ఆ పార్టీకి గుడ్ బై చెప్పేసి టీడీపీలో చేరుతున్న సంగతి తెలిసిందే.ఇప్పటికే పలు మున్సిపాల్టీల్లో కౌన్సిలర్లు వైసీపీకి గుడ్‌బై చెప్పేస్తున్నారు. మున్సిపల్ చైర్మన్‌తోపాటు అంతా టీడీపీ తీర్థం పుచ్చుకుంటున్నారు. తాజాగా నంద్యాల నందికొట్కూరు మున్సిపాలిటీలో వైసీపీకి ఎదురుదెబ్బ తగిలింది. ఏపీ శాప్ మాజీ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి హ్యాండ్ ఇచ్చిన మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు.. తెలుగుదేశం పార్టీలో చేరారు. వైసీపీ హయాంలో అబ్బాయి మద్దతుతో గెలుపొందిన కౌన్సిలర్లు నేడు అబ్బాయికి బైబై చెప్పేసి పెదనాన్న పంచన చేరారు. నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ సుధాకర్ రెడ్డితో పాటు మరో 12 మంది కౌన్సిలర్లు, 2 కో ఆప్షన్ నెంబర్లు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. నందికొట్కూరు మున్సిపాలిటీలో 29 వార్డులు ఉన్నాయి. వీటిలో వైసీపీ అభ్యర్థులు 21 వార్డుల్లో గెలుపొందగా....టీడీపీ అభ్యర్థి ఒక వార్డులో.. ఏడుగురు స్వతంత్ర్య అభ్యర్థులు గెలుపొందారు. ఇండిపెండెంట్ అభ్యర్థులు సైతం టీడీపీకి మద్దతుగా నిలుస్తున్నారు. దీంతో నందికొట్కూరు మున్సిపాలిటీని టీడీపీ హస్తగతం చేసుకున్నట్టు అయ్యింది. ఉమ్మడి కర్నూలు జిల్లా నందికొట్కూరు రాజకీయం వైసీపీలో హాట్ హాట్‌గా ఉండేంది. నాటి ఎమ్మెల్యే ఆర్థర్..శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డిల మధ్య వార్ నడిచేది. ఆధిపత్య పోరు నడిచేది. నందికొట్కూరులో బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ఆధిపత్యం తట్టుకోలేక ఒకానొక దశలో ఎమ్మెల్యే పదవికి సైతం రాజీనామా చేస్తానని ఆర్థర్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ పొలిటికల్ వార్‌పై మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. బైరెడ్డి సిద్ధార్థరెడ్డిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఐదేళ్ల తర్వాత అధికార పీఠం మారిపోయింది. బైరెడ్డి సిద్ధార్థరెడ్డి చేతిలో పవర్ పోయింది. ఇప్పుడు పవర్ అంతా పెదనాన్న బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఇంట్లోకి షిఫ్ట్ అయిపోయింది. దీంతో నందికొట్కూరు రాజకీయం ఒక్కసారిగా బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి చేతిలోకి వెళ్లిపోయింది. బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి టీడీపీలో ఉండగా... కుమార్తె బైరెడ్డి శబరి సైతం ఎంపీగా ఉన్న సంగతి తెలిసిందే. ఇలా పవర్ పాలిటిక్స్ ఇప్పుడు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఇంట్లోకి షిఫ్ట్ అయిపోయింది. దీంతో రాజకీయ నాయకులు బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డికి హ్యాండిచ్చి పెదనాన్న బైరెడ్డి రాజశేఖర్ రెడ్డికి జై కొడుతున్నారు. ఇందులో భాగంగా నందికొట్కూరు మున్సిపాలిటీని టీడీపీ హస్తగతం చేసుకుందంటే రాజకీయం ఎంతలా ఉందో అర్థం చేసుకోవచ్చు

'నందికొట్కూరు నియోజకవర్గంలో ఎవరి బెదిరింపులకు భయపడవద్దు. అందరం కలిసికట్టుగా పేదల అభ్యున్నతికి పనిచేద్దాం. నేను మీకు అందగా ఉంటా' అని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు. నందికొట్కూరు పట్టణంలోని బైరెడ్డి ఇంటిలో నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ సుధాకర్ రెడ్డి తో పాటు 18 మంది వైసీపీ కౌన్సిలర్లు, ఇద్దరు కో - అప్షన్ సభ్యులు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి సమక్షంలో వైసీపీని వీడి టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడారు. వైసీపీని వీడి టీడీపీలో చేరిన మున్సిపల్ చైర్మన్‌తో పాటు 18 మంది కౌన్సిలర్లు ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. నందికొట్కూరు మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుదామని పిలుపునిచ్చారు. తాను రెండు సార్లు నందికొట్కూరు ఎమ్మెల్యేగా గెలుపొందిన విషయాన్ని గుర్తు చేశారు. ఎమ్మెల్యేగా తన హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప ఇంకేమీ లేదు అని చెప్పుకొచ్చారు. నంద్యాల ఎంపీగా తన కూతురు డా. బైరెడ్డి శబరి విజయం సాధించేందుకు అందరూ కృషి చేశారని చెప్పుకొచ్చారు. ఎంపీ శబరి ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబుతో నిధులు ఎక్కువ సాధించి నందికొట్కూరు నియోజకవర్గం, మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేద్దాం అని బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు.

నందికొట్కూరు మున్సిపాలిటీ ఎన్నికలు అప్పట్లో ఉమ్మడి కర్నూలు జిల్లాలో రంజుగా మారిన సంగతి తెలిసిందే. నందికొట్కూరు మున్సిపాలిటీలో పెత్తనం కోసం బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి ప్రయత్నించారు.మ్మొత్తం 29 మంది అభ్యర్థులు తానే ఎంపిక చేసి బరిలో నిలబెడతానని ప్రకటించడం..ఈ నిర్ణయాన్ని నాటి ఎమ్మెల్యే ఆర్థర్ తీవ్రంగా వ్యతిరేకించిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారం వైసీపీ అధిష్టానం దృష్టి వరకు వెళ్లింది. ఈ క్రమంలో 29 వార్డులు ఉండగా....19 వార్డులు బైరెడ్డి సిద్ధార్థరెడ్డికి..10 వార్డులు ఎమ్మెల్యే ఆర్థర్‌కు పంచారు. ఇకపోతే బైరెడ్డి సిద్ధార్థరెడ్డి నాలుగు వార్డులను ఏకగ్రీవం చేసుకున్నారు. దీంతో 25



వార్డులకు ఎన్నికలు జరిగాయి. బైరెడ్డి సిద్ధార్థరెడ్డి తన 19 వార్డుల్లో తన అభ్యర్థులను గెలిపించుకోగలరు. అయితే ఎమ్మెల్యే ఆర్థర్‌కు కేటాయించిన 10 వార్డులలో బైరెడ్డి వర్గీయులు రెబల్‌గా 9 చోట్ల పోటీ చేశారు. వారిలో 8 మంది గెలుపొందారు. మరొక వార్డులో ఎమ్మెల్యే ఆర్థర్ వర్గీయుడు గెలుపొందారు. మరోవార్డులో టీడీపీ అభ్యర్థి గెలుపొందిన సంగతి తెలిసిందే. ఇలా మ్మొత్తం నందికొట్కూరును వైసీపీ ఖాతాలో వేసారు బైరెడ్డి సిద్ధార్థరెడ్డి. అయితే ప్రభుత్వం మారడంతో నందికొట్కూరు మున్సిపాలిటీ అనేది వైసీపీ ఖాతా నుంచి టీడీపీ ఖాతాలోకి వెళ్లిపోయింది.